RNI: TELTEL12349

# మన సాక్షి
గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ




తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ సంపుటి :1 సంచిక : 61 పేజీలు : 6 ఆదివారం 01 సెప్టెంబర్ 2024

Digital Edition

# పార్టీ మారడం లేదు...

## వాట్ నెక్స్ట్ ? తేల్చేసిన ఆర్కే రోజా-కీలక వ్యాఖ్యలు..!



**మనసాక్షి గొంతుక డెస్క్**

ఏపీలో గత వైసీపీ ప్రభుత్వం ఎక్కడ చూసినా ఆర్కే రోజా హంగామా కనిపించేది. అసెంబ్లీకి వచ్చినా, నియోజకవర్గానికి వెళ్లినా, ఆడుదాం ఆంధ్ర పోటీల్లో పాల్గొన్నా ఇలా ఎక్కడైనా రోజా హల్ చల్ చేసేవారు. అయితే గత ఎన్నికల్లో నగరిలో ఓటమి పాలైన తర్వాత మాత్రం రోజా పూర్తిగా సైలెంట్ అయిపోయారు. ఎంతలా అంటే వైసీపీ కార్యక్రమాలకు కూడా పూర్తిగా దూరంగా ఉండిపోతున్నారు. దీంతో ఆమె ఇక వైసీపీకి దూరమైనట్లే అన్న టాక్ వినిపిస్తోంది. ఈ నేపథ్యంలో ఇవాళ రోజా స్పందించారు.ఏపీలో వైసీపీ ఓటమి పాలయ్యాక ఆ పార్టీకి దూరంగా ఉంటూ వస్తున్న మాజీ మంత్రి ఆర్కే రోజా ఇవాళ తిరుమలలో ప్రత్యక్షమయ్యారు. తిరుమల శ్రీవారి దర్శనం పూర్తి చేసుకుని బయటికి వచ్చిన రోజా.. వైసీపీ నేతల పార్టీ ఫిరాయింపులపై స్పందించారు. ఈ వారంలో వైసీపీ నుంచి ఇద్దరు రాజ్యసభ ఎంపీలు, ముగ్గురు ఎమ్మెల్సీలు రాజీనామాలు చేయడంపై స్పందించిన రోజా వారిపై ఫైర్ అయ్యారు.వైసీపీ ఎంపీల ఫిరాయింపులపై స్పందిస్తూ గతంలోనూ ఇలాగే పార్టీలు మారిన వారి పరిస్థితి ఏమైందో గుర్తుంచుకోవాలన్నారు. పార్టీ నియమించిన వారు ఫిరాయిస్తున్నప్పుడు వారే తప్పో కరెక్టో ఆలోచించుకోవాలని, వీరితో జగనన్నకో, వైసీపీకో ఎలాంటి నష్టం ఉండదన్నారు. పార్టీకి ద్రోహం చేసి వెళ్లినవారిని ఎవరూ గౌరవించరు, క్షమించరన్నారు. తద్వారా తాను కూడా పార్టీ మారబోనని ఆర్కే రోజా సంకేతాలు ఇచ్చేసినట్లయింది.

# రామగుండంలో 800 మెగావాట్ల పవర్ ప్లాంట్,

## గోదావరిఖనిలో రూరల్ టెక్నాలజీ సెంటర్

**మనసాక్షి గొంతుక డెస్క్**



: రామగుండంలో మూతపడ్డ బీ పవర్?హౌస్?62.5 మెగావాట్ల విద్యుత్?ప్లాంట్?స్థానంలో 800 మెగావాట్ల పవర్?ప్రాజెక్టును నిర్మించనున్నట్లు తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క తెలిపారు. పవర్?ప్రాజెక్టుపై ప్రభుత్వం విధానపరమైన నిర్ణయం తీసుకుందన్నారు. సింగరేణి, జెన్?కో జాయింట్?గా పవర్?ప్రాజెక్టు ప్రారంభించే దిశగా చర్యలు చేపడతామని తెలిపారు. అతి త్వరలోనే పవర్?ప్రాజెక్టు టెండర్లు పిలుస్తామని, భూసేకరణపై ప్రతిపాదన త్వరగా పంపించాలని అధికారులను కోరామని డిప్యటీ సీఎం చెప్పారు.శనివారం రామగుండంలో మంత్రులు శ్రీధర్?బాబు, పొన్నం ప్రభాకర్?తో కలిసి పర్యటించిన ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క.. బీ పవర్?హౌస్?ను పరిశీలించారు. ఈ క్రమంలో పవర్?పాయింట్?ప్రజెంటేషన్?ద్వారా అధికారులు బి పవర్?హౌస్?గురించి మంత్రులకు వివరించారు. ఈ సందర్భంగా ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. చారిత్రాత్మకమైన పవర్?ప్రాజెక్టు 50 ఏళ్ల క్రితం ఏర్పడి ఈ ప్రాంతానికి వెలుగునిచ్చిందని తెలిపారు.సాగునీటిని కూడా తీసుకువచ్చిన ప్రాజెక్టు.. కాలం చెల్లడంతో మూసివేసే పరిస్థితికి వచ్చిందని డిప్యూటీ సీఎం అన్నారు. భావోద్వేగమైన పరిస్థితులతో ముడిపడి ఉన్న పవర్?ప్రాజెక్టుపై సీఎం రేవంత్?రెడ్డితో ఉమ్మడి జిల్లాల ప్రతినిధులు చర్చించామని తెలిపారు. ఈ క్రమంలో 800 మెగావాట్ల విద్యుత్?పవర్?ప్లాంట్?ను ఏర్పాటు చేయాలని నిర్ణయానికి వచ్చామని స్పష్టం చేశారు.




ఇందుకు సంబంధించి కొద్ది రోజుల్లోనే సానుకూల నిర్ణయం తీసుకుంటామని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క చెప్పారు. సింగరేణి, జెన్?కో సంయుక్త వెంచర్?గా పవర్?ప్రాజెక్టు ప్రారంభించే దిశగా చర్యలు తీసుకుంటామని భట్టి విక్రమార్క అన్నారు.

# ఒకవైపు పాము కాట్లు, ఇంకోవైపు ఎలుకలు

## ఆడపిల్లలు రోడ్డెక్కి ధర్నా చేస్తే, స్పందించరా...




**మనసాక్షి గొంతుక డెస్క్**

ఒకవైపు పాము కాట్లు, ఇంకోవైపు ఎలుకలు కరిచి గురుకులాల్లో విద్యార్థులు ఆస్పత్రుల పాలవుతుంటే ప్రభుత్వం మొద్దు నిద్ర పోతోందని మాజీ మంత్రులు హరీష్ రావు, సబిత ఇంద్రారెడ్డి మండిపడ్డారు. రాజేంద్రనగర్ నియోజకవర్గం పాలమాకుల గురుకుల పాఠశాలను వారిద్దరూ సందర్శించారు. విద్యార్థులతో మాట్లాడి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఆడపిల్లలు రోడ్డెక్కి ధర్నా చేస్తే ఎందుకు స్పందించరని హరీష్ రావు నిలదీశారు. ముఖ్యమంత్రి ఏం చేస్తున్నారని, చీమ కుట్టినట్లు అయినా లేదంటూ ఫైరయ్యారు. గురుకులాల్లో కేసీఆర్ సన్న బియ్యంతో అన్నం పెడితే, కాంగ్రెస్ ప్రభుత్వం గొడ్డుకారంతో పెడుతోందని ఆరోపించారు. 500 మంది విద్యార్థులు ఆసుపత్రుల పాలయ్యారని, 38 మంది చనిపోయారని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం గురుకులాల పట్ల తీవ్ర నిర్లక్ష్యం వహిస్తున్నదనడానికి ఇదే నిదర్శనమన్నారు. అన్నంలో, పప్పులో పురుగులు ఉన్నాయంటే తినండి అంటున్నారని, ఒక జత బట్టలు మాత్రమే ఇచ్చారని, పుస్తకాలు కూడా ఇవ్వలేదని ఆరోపణలు చేశారు. తమ దీన స్థితిని వ్యక్తం చేస్తూ విద్యార్థులు కన్నీటి పర్యంతమయ్యారని అన్నారు.

# హర్యానా అసెంబ్లీ ఎన్నికలు:

## పోలింగ్ తేదీ మార్పు.. కారణం ఇదే




**మనసాక్షి గొంతుక డెస్క్**

ఢిల్లీ: హర్యానా అసెంబ్లీ ఎన్నికల పోలింగ్ తేదీని అక్టోబర్ 5కు మారుస్తున్నట్లు కేంద్ర ఎన్నికల సంఘం ప్రకటించింది. అక్టోబర్ 1న పోలింగ్ నిర్వహించాల్సి ఉండగా.. అక్టోబర్ 5కు మార్పు చేసింది. తొలుత అక్టోబర్ 4న ఓట్ల లెక్కింపు చేపట్టాలని నిర్ణయించగా.. జమ్మూకశ్మీర్తో పాటే అక్టోబర్ 8న ఫలితాలు వెల్లడించనుంది.బిష్ణోయ్ కమ్యూనిటీ నుంచి వచ్చిన విజ్ఞప్తి మేరకు ఎన్నికల సంఘం ఈ నిర్ణయం తీసుకుంది. శతాబ్దాల నాటి అసోజ్ అమావాస్య ఉత్సవాల్లో పాల్గొనేందుకు హర్యానాలోని బిష్ణోయ్ కమ్యూనిటీ ప్రజలు రాజస్థాన్కు భారీగా తరలివస్తారు. దీంతో ఎన్నికల సంఘానికి జాతీయ, స్థానిక పార్టీలు.. అఖిల భారత బిష్ణోయ్ మహాసభల నుంచి వినతులు వచ్చాయి. దీంతో ప్రజాస్వామ్యంలో సంస్కృతి, సంప్రదాయాలను గౌరవించాలన్న ఉద్దేశంతో పోలింగ్ తేదీలను మార్చినట్లు ఈసీ ప్రకటించింది.హర్యానాలో 90 అసెంబ్లీ స్థానాలు ఉండగా, 2019 అసెంబ్లీ ఎన్నికల్లో 40 సీట్లను బీజేపీ సాధించింది. దుష్యంత్ సింగ్ చౌతాలా నేతృత్వంలోని జననాయక జనతా పార్టీ (జేజేపీ)తో పొత్తు పెట్టుకుని అధికారం చేపట్టింది. ప్రస్తుత ఎన్నికల్లో అధికార బీజేపీ హ్యాట్రిక్ కొట్టడానికి ప్రయత్నిస్తోంది.

# ప్రజలు అప్రమత్తంగా ఉండాలి:

## డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్

**మనసాక్షి గొంతుక డెస్క్**




రాష్ట్రంలో భారీ వర్షాలపై డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ స్పందించారు. రాష్ట్ర వ్యాప్తంగా భారీ వర్షాలు కురుస్తున్నాయని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. రాష్ట్ర విపత్తు నిర్వహణ శాఖ ఎప్పటికప్పుడు వాతావరణ హెచ్చరికలు అందించే ఏర్పాట్లు చేసిందని వెల్లడించారు. అధికారులు లోతట్టు ప్రాంతాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించే ఏర్పాట్లు చేస్తున్నారని... వరద ప్రభావిత ప్రాంతాల్లో చేపడుతున్న సహాయక చర్యల్లో జనసేన, టీడీపీ, బీజేపీ శ్రేణులు అధికారులకు సాయంగా ఉండాలని పవన్ కల్యాణ్ పిలుపునిచ్చారు. ప్రజలకు ఆహారం, రక్షిత తాగునీరు, వైద్య సహాయం అందించడంలో తోడ్పాటునివ్వాలని సూచించారు. ఇక, విజయవాడలో కొండచరియలు విరిగిపడిన ఘటనపైనా పవన్ కల్యాణ్ స్పందించారు. కొండచరియలు విరిగిపడి నలుగురు మృతి చెందారని తెలిసి విచారానికి లోనయ్యానని పేర్కొన్నారు. ఈ ఘటన దురదృష్టకరమని, మృతి చెందినవారి కుటుంబాలను కూటమి ప్రభుత్వం ఆదుకుంటుందని స్పష్టం చేశారు. బాధిత కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలుపుకుంటున్నానని పవన్ వెల్లడించారు. గాయపడిన వారికి ప్రభుత్వం మెరుగైన వైద్య సేవలందిస్తుందని తెలిపారు.

# మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్రెడ్డి దిగ్భ్రాంతి

**మన సాక్షి గొంతుక డెస్క్**



రాష్ట్రంలో ఎడతెరిపిలేని వర్షాలు కారణంగాజరిగిన ఘటనల్లో పలువురు మరణించిన ఘటనలపై వైఎస్సార్సీపీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్రెడ్డి దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.విజయవాడలో కొండచరియలు విరిగిపడి నలుగురు మరణించడంతో పాటు, గుంటూరు జిల్లా ఉప్పలపాడులో వరద ఉధృతికి వాగులో కారు కొట్టుకుపోయిన ఘటనలో టీచర్ సహా ఇద్దరు విద్యార్థులు మృతి చెందడం, మంగళగిరి గండాలయ్యపేటలో కొండ చరియలు విరిగిపడి వృద్ధురాలు మృతి చెందడంపై తీవ్ర విచారం వ్యక్తంచేశారు. ఆయా కుటుంబాలను ఉదారంగా ఆదుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మృతుల కుటుంబాలకు తన ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు.విజయవాడలో కొండచరియలు విరిగిపడి నలుగురు మరణించడంతో పాటు, గుంటూరు జిల్లా ఉప్పలపాడులో వరద ఉధృతికి వాగులో కారు కొట్టుకుపోయిన ఘటనలో టీచర్ సహా ఇద్దరు విద్యార్థులు మృతి చెందడం, మంగళగిరి గండాలయ్యపేటలో కొండ చరియలు విరిగిపడి వృద్ధురాలు మృతి చెందడంపై తీవ్ర విచారం వ్యక్తంచేశారు. ఆయా కుటుంబాలను ఉదారంగా ఆదుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మృతుల కుటుంబాలకు తన ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు.

## ప్రతి బూత్ లో రెండు వందల సభ్యత్వాలు నమోదు చేసి

# పార్టీ బలోపేతానికి కృషి చేయాలి

**బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సరికొండ విద్య సాగర్ రెడ్డి**



...వేశంలో మాట్లాడుతున్న రాష్ట్ర కార్యవర్గ సభ్యులు విద్యా సాగర్ ...

**మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ:**

ప్రతి బూత్ లో రెండు వందల సభ్యత్వాలు నమోదు చేసి పార్టీ బలోపేతానికి కృషి చేయాలని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సరికొండ విద్య సాగర్ రెడ్డి అన్నారు.జనగామ రూరల్ మండల సభ్యత్వ నమోదు కార్యశాల బీజేపీ జనగామ రూరల్ మండల అధ్యక్షులు లద్దునూరి మహేష్ యాదవ్ అధ్యక్షతన నిర్వహించిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ జనగామ మండలంలోని ప్రతి బూత్ లో రెండు వందల సభ్యత్వాలు నమోదు చేసి పార్టీ బలోపేతానికి మరింత కృషి చేయాలని అన్నారు.ముఖ్య అతిథిగా విచ్చేసిన పార్లమెంట్ కో కన్వీనర్ కొంతం శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రతి కార్యకర్త మళ్ళీ సభ్యత్వం నమోదు చేసుకోవాలన్నారు.ఈ కార్యక్రమం లో జిల్లా ఉపాధ్యక్షులు మార్క ఉపేందర్ గౌడ్,జిల్లా కార్యదర్శి సరికొండ విజయ భాస్కర్ రెడ్డి,మండల ప్రధాన కార్యదర్శులు నామాల మహేందర్ గౌడ్,మారపాక అనిల్,బండ శ్రీనివాస్,సభ్యత్వ నమోదు ప్రముఖ్ ఈర్ల నవీన్,దళిత మోర్చ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ముక్క స్వామి,యువ మోర్చ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దడిగే రవి కుమార్,గుండెల్లి రాజశేఖర్ యాదవ్,యువమోర్చ మండల అధ్యక్షులు కీర్తి వెంకటేష్,ఓబీసీ మోర్చ మండల అధ్యక్షులు బీజ్జ రమేష్,శ్రీమన్నారాయణ,వివిధ గ్రామాల బూత్ అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

# బాధిత కుటుంబానికి ఆర్థిక సహాయం అందించిన బారాస నాయకులు

**మన సాక్షి గొంతుక న్యూస్/జనగామ రూరల్:**



మండలంలోని పెంబర్తి గ్రామానికి చెందిన సంకటి రామ్మూర్తి ఇటీవల మరణించిన విషయం విధితమే.బాధిత కుటుంబాన్ని శనివారం పెంబర్తి బారాస నాయకులు పరామర్శించారు. బారాస పార్టీ తరఫున బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి ఆపదలో అండగా ఉంటామని హామీ ఇచ్చారు.తక్షణ సహాయంగా మాజీ మార్కెట్ చైర్మన్ బాల్దే సిద్దిలింగం ఆదేశాల మేరకు పాశం రాజిరెడ్డి,చిన్నబోయిన రేఖా రాజు,మాచర్ల బాలకృష్ణ,యండి జహీర్,చల్లగురుగుల శ్రీనివాస్ తదితరులు బాధిత కుటుంబ సభ్యులకు రూపాయలు పదివేలు (10000) ఆర్థిక సహాయం అందించడం జరిగింది.ఈ సందర్బంగా బాధిత కుటుంబ సభ్యులు బారాస నాయకులకు కృతజ్ఞతలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ కిషన్,రమేష్,యాదగిరి,ఎల్లయ్య, ఆత్మకూరి శ్రీనివాస్,పాలిష్ శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# మంగ మౌనిక పుట్టిన రోజు కానుకగా మొక్క పంపిణీ

## పెంబర్తి బర్త్ డే ట్రీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో మొక్క నాటి పుట్టినరోజు వేడుకలు




**మన సాక్షి గొంతుక న్యూస్/జనగామ రూరల్:**

మండలంలోని పెంబర్తి గ్రామానికి చెందిన మంగ మౌనిక (పప్పి) పుట్టినరోజు సంధర్భంగా పెంబర్తి బర్త్ డే ట్రీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పుట్టినరోజు కానుకగా మొక్కను అందించి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఫౌండేషన్ అధ్యక్షుడు గుండా రాజు మాట్లాడుతూ 2019 నుండి బర్త్ డే ట్రీ ఫౌండేషన్ ఆధ్వర్యంలో గ్రామంలో పలువురి పుట్టినరోజు సంధర్భంగా కొన్ని వందల మొక్కలు నాటడం జరిగిందన్నారు.అవి ఇప్పుడు వృక్షాలుగా కూడా మారాయని,మారుతున్న జీవన శైలికి అనువుగా ప్రతి ఒక్కరూ తమ పుట్టినరోజున వృధా ఖర్చులు చేయకుండా ప్రతి ఒక్కరూ ఒక మొక్కను నాటి సంరక్షించాలని కోరారు.అదే విధంగా మంగ మౌనిక తన ప్రతి పుట్టినరోజు సంధర్భంగా ఒక మొక్కను నాటుతున్న సందర్భంగా ఫౌండేషన్ తరపున అభినందనలు శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి బండ మల్లిఖార్జున్,మంగ పర్శరాములు,అలివేలు, బీరమ్మ,అండాలు,మింటు,మంజుల తదితరులు పాల్గొన్నారు.

# ఉత్తమ సేవలతో ప్రతి ఉద్యోగికి గుర్తింపు

## జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్



**మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ:**

ఉత్తమ సేవలతో ప్రతి ఉద్యోగికి మంచి గుర్తింపు వస్తుంది అని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ పేర్కొన్నారు.జిల్లా సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని శనివారం ప్రధాన సమావేశ మందిరంలో అదనపు కలెక్టర్లు (స్థానిక సంస్థలు) పింకేష్ కుమార్,(రెవెన్యూ) రోహిత్ సింగ్ లతో కలిసి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్ ప్రభుత్వ అధికారిగా ఉత్తమ సేవలు అందించి పదవీ విరమణ పొందుతున్న కలెక్టర్ కార్యాలయ సూపరిండెంట్ (తహసీల్దార్) పురం యుగంధర్ దంపతులను మెమెంటో,శాలువాలతో ఘనంగా సత్కరించారు.అలాగే ఈ సన్మాన కార్యక్రమంలో జిల్లా అధికారులు పాల్గొని,వారిని అభినందించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ... ప్రభుత్వ అధికారులుగా ఉత్తమ సేవలందించి,ప్రజల మన్నలను పొందుతూ తోటి సహోద్యోగులకు మార్గదర్శకులుగా గుర్తింపు పొందడం మధురానుభూతినిస్తాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో జనగామ ఆర్డీఓ కొమురయ్య,జిల్లా అధికారులు,సిబ్బంది పాల్గొన్నారు.

# రోగులకు మెరుగైన వైద్యం అందించాలి

> వసతి గృహాల్లో,వంటశాలలో పరిశుభ్రత చర్యలు పాటించాలి
>
> 2025 పది ఫలితాల్లో విద్యార్థులు 10/10 జీపీఏ సాధించాలి
>
> ఆహార ఉత్పత్తులలో నాణ్యతా ప్రమాణాలు తప్పనిసరిగా పాటించాలి
>
> జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్



**మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ:**

2025 పది ఫలితాల్లో 10/10 జీపీఏ సాధించాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్‌లి విద్యార్థులకు సూచించారు.శనివారం నాడు జిల్లాలోని ఘనపూర్ (స్టేషన్) నియోజకవర్గం పరిధిలో గల ఆసుపత్రులు,వసతి గృహాలు, పాఠశాలల్లో జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ క్షేత్రస్థాయిలో పర్యటించి, పర్యవేక్షించారు.ఈ క్రమంలో ఘనపూర్ (స్టేషన్) లోని సామాజిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి పరిశీలించారు.ఈ సందర్భంగా ఆసుపత్రిలో వైద్యుల అటెండెన్స్ రిజిస్టర్లను తనిఖీ చేసి,ఔట్ పేషెంట్, ఇన్ పేషెంట్ లకు సంబంధించిన వివరాలను వైద్యులను అడిగి తెలుసుకున్నారు.ప్రతి రోజూ వైద్యులు,సిబ్బంది రోగులకు అందుబాటులో ఉండాలని,సమయ పాలన పాటించాలని,సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని,డెంగ్యూ,చికెన్ గున్యా, మలేరియా,టైఫాయిడ్ వంటి విష జ్వరాలు విజృంభిస్తున్న నేపథ్యంలో రోగులకు మెరుగైన వైద్యం అందించాలని ఆదేశించారు.రోగులకు అందించే ఆహారం గురించి ఆరా తీయగా, నాణ్యమైన,శుచికరమైన భోజనాన్ని ఇవ్వాలని సూచించారు.అలాగే ఆసుపత్రిలో జ్వరంతో బాధపడుతూ చికిత్స కోసం వచ్చిన రోగులతో కలెక్టర్ మాట్లాడారు.జ్వరం ఎప్పటినుంచి వస్తుంది? ఇప్పుడు ఎలా ఉందని వారిని అడిగి తెలుసుకున్నారు.అదే విధంగా వ్యక్తిగత పరిశుభ్రత కచ్చితంగా పాటించాలని, స్వచ్ఛమైన కాచిన నీటిని తాగాలని, వేడి ఆహారం తీసుకోవాలని రోగులకు సూచించారు.అనంతరం కేజీబీవీ వసతి గృహాన్ని,ట్రైబల్ వెల్ఫేర్ పాఠశాలను,ఎస్సీ వసతి గృహాలను సందర్శించి, పర్యవేక్షించారు.ఈ సందర్భంగా వంటశాలలోని బియ్యం,పప్పు, గుడ్లు,తదితర వంట సరకుల నాణ్యతను పరిశీలించి, వంటగదిలో,పరిసరాల్లో పరిశుభ్రత చర్యలు చేపట్టాలని,పురుగు పట్టిన, ఎక్కువ కాలం నిల్వ ఉంచిన ఆహార ఉత్పత్తులను ఉపయోగించకూడదని సిబ్బందిని ఆదేశించారు.అలాగే మరుగుదొడ్లు, మూత్రశాలలను ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచాలని,విద్యార్థులకు అందించే ఆహారాన్ని పరిశీలించి, శుచిరుచికరమైన మంచి భోజనాన్ని అందించాలని సూచించారు.9,10వ తరగతి విద్యార్థులతో మాట్లాడి, వారి అభ్యసన సామర్థ్యాలను పరీక్షించారు.2025 పది ఫలితాల్లో 10/10 జీపీఏ సాధించాలని విద్యార్థులకు సూచించారు.అందుకు తగ్గట్లుగా ఉపాధ్యాయులు చెప్పే బోధన పాఠాలను శ్రద్ధగా విని నేర్చుకోవాలని,మంచి ఫలితాలు సాధించే దిశగా సన్నద్ధత కావాలని సూచించారు.జీవితంలో ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలని తెలిపారు.అనంతరం మోతె ప్రైవేట్ వైద్యశాలలో ఆకస్మిక తనిఖీ నిర్వహించారు.ఈ సందర్భంగా ఆసుపత్రిలోని వైద్యులు,సిబ్బంది డీఆర్ఏ(డిస్ట్రిక్ట్ రిజిస్ట్రేషన్ యాక్ట్) ప్రకారం నియమ నిబంధనలు కచ్చితంగా పాటించాలని,ప్రతిరోజూ అందుబాటులో ఉండే వైద్యుల పేర్లను బోర్డుపై ప్రదర్శించాలని, అలాగే టెస్టుల పేరుతో ఆసుపత్రికి వచ్చే రోగుల నుంచి అడ్డగోలుగా పైసలు వసూలు చేయరాదని,అలా చేస్తే చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. అదే విధంగా ప్రజలకు తెలిసే విధంగా ఆసుపత్రిలో అందించే వివిధ వైద్య సేవల వివరాలను, క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ యాక్ట్ కింద టెస్టుల ఛార్జీల వివరాలను బోర్డుపై ప్రదర్శించాలని ఆదేశించారు.వైద్యులు ప్రతిరోజూ రోగులకు అందుబాటులో ఉండాలని తెలిపారు.ఈ పర్యవేక్షణలో కలెక్టర్ వెంట ఆర్డీఓ వెంకన్న,ఇంఛార్జి డీఎంహెచ్ఓ రవీందర్ గౌడ్,తహసీల్దార్ వెంకటేశ్వర్లు,ఎంపిడిఓ మధుసూదన చారి,ఇతర సంబంధిత అధికారులు,సిబ్బంది, వైద్యులు,నర్సులు,తదితరులు పాల్గొన్నారు.



# వసతుల తోనే కేసుల సత్వర పరిష్కారం...

## రాష్ట్ర హైకోర్టు జడ్జి సూరేపల్లి నంద



మొక్కను నాటుతున్న హైకోర్టు న్యాయమూర్తి


**మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ:**



న్యాయవాదులకు వసతుల కల్పనతోనే కేసులు సత్వరమే పరిష్కరించేందుకు అవకాశం ఉంటుందని రాష్ట్ర హైకోర్టు జడ్జి సూరేపల్లి నంద అన్నారు.శనివారం హైకోర్టు జడ్జి జిల్లాకు విచ్చేసి కోర్ట్ లో ఏర్పాటు చేసిన పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్నారు.ముందుగా జిల్లా న్యాయమూర్తులు,న్యాయవాదులు తో కలిసి కోర్ట్ ఆవరణలో మొక్కను నాటారు.అనంతరం మహిళ బార్ అసోసియేషన్ ను ప్రారంభించి సందర్శించి సంతృప్తి వ్యక్తం చేశారు.రక్త దాన శిబిరాన్ని ప్రారంభించి తదనంతరం సందర్శకుల కొరకు ఏర్పాటు చేసిన మెడికల్ క్యాంపు ను ప్రారంభించడం గాక స్వయంగా వైద్యులచే పలు పరీక్షలు చేయించుకున్నారు.కోర్ట్ ఆవరణ లో ఏర్పాటు చేసిన బ్యాట్మెంటన్ కోర్ట్ ను ప్రారంభించి బార్ అసోసియేషన్ సభ్యులతో క్రీడలో పాల్గొన్నారు.మహిళల కొరకు ఏర్పాటు చేసిన రెస్ట్ రూమ్ ను, బార్ అసోసియేషన్లో ఏర్పాటుచేసిన ఈ లైబ్రరీ ని ప్రారంభించారు.ఈ సందర్భంగా జిల్లా బార్ అసోసియేషన్ హాల్లో ఎలగందుల చంద్ర ఋషి అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో మాట్లాడుతూ న్యాయమూర్తులకు, న్యాయవాదులకు మధ్య మంచి సత్సంబంధాలు ఉన్నప్పుడే కోర్టులో కక్షిదారులకు సజావుగా న్యాయం జరుగుతుందన్నారు.జనగామ కోర్టులో పర్యటించి ఒకేసారి పలు అభివృద్ధి పనులలో పాల్గొనడం చాలా సంతోషంగా ఉందన్నారు. న్యాయవాదులు పలు సమస్యలను విన్నవించగా ఉన్నతాధికారులకు దృష్టికి తీసుకెళ్లిన్యాయవాదుల సమస్యలను నెలలోగా పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు.జనగామ బార్ అసోసియేషన్ లో ఏమైనా సమస్యలు,అవసరాలు ఉంటే తన వంతు సహాయం చేస్తానన్నారు.న్యాయవాదులు కలిసికట్టుగా పనిచేసి కక్షిదారులకు త్వరితగతిన న్యాయం చేకూరేలా కృషి చేయాలన్నారు.ఈ సందర్భాన్ని పురస్కరించుకొని బార్ అసోసియేషన్ సభ్యులు న్యాయవాదులు కలిసి తొలిసారిగా జిల్లాకు విచ్చేసిన హైకోర్టు న్యాయమూర్తి సూరేపల్లి నంద ను ఘనంగా శాలువాలతో పూల బొకేలతో సన్మానించారు.ఈ సమావేశంలో జనగామ జిల్లా ప్రధాన న్యాయమూర్తి రవీంద్ర శర్మ, సీనియర్ సివిల్ జడ్జి విక్రం, ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి సుచరిత,అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి సందీప,సీనియర్ అడ్వకేట్ ప్రసాద్ రావు,జాన్ రెడ్డి, రామ్మోహన్ రెడ్డి,శ్రీరామ్ శ్రీనివాస్, స్టీఫెన్,నాగరాజు శర్మ,సాదిక్ అలి, పన్నీరు చంద్రశేఖర్,జమాల్ షరీఫ్, పసునూరి మురళి,నక్క సిద్దులు, లక్ష్మణస్వామి,మహేందర్,మహిళా న్యాయవాదులు ఎం.రేణుక, శ్రీదేవి,స్వప్న తదితరులు పాల్గొన్నారు.అంతకుముందు రోడ్లు భవనాల అతిథి గృహంలో హైకోర్టు జడ్జి సూరేపల్లి నందకు జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్,డిసిపి రాజమహేంద్ర నాయక్ లు కలిసి పుష్ప గుచ్చం అందజేసి ఘన స్వాగతం పలికారు.అనంతరం పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు.

# కాంగ్రెస్ లోనే ఉంటా..

## కానీ ఆయనను విమర్శించను: బండ్ల గణేష్



**మన సాక్షి గొంతుక /తెలంగాణ బ్యూరో బ్యూరో**

తాను రాజకీయాల్లో ఉంటే కాంగ్రెస్ పార్టీలోనే ఉంటానని, అయితే కలలో కూడా పవన్ కల్యాణ్‌ను మాత్రం విమర్శించనని ప్రముఖ సినీ నిర్మాత బండ్ల గణేశ్ అన్నారు. గబ్బర్ సింగ్ రీ-రిలీజ్ ప్రెస్ మీట్ సందర్భంగా ఆయన మాట్లాడారు. ప్రాణం పోయినా తాను పవన్‌ను విమర్శించనన్నారు. అధికారంలో ఉంటే ఒకలా, లేకుంటే మరోలా మాట్లాడే స్వభావం తనది కాదన్నారు. తన మనసుకు నచ్చకుంటే దేవుడినైనా ఎదిరిస్తానని, నచ్చితే కాళ్లు పట్టుకుంటానన్నారు. తాను కొన్నేళ్లుగా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తను అన్నారు. కాంగ్రెస్‌లోనే కొనసాగుతానని స్పష్టం చేశారు. ప్రాణం పోయినా పవన్ కల్యాణ్‌ను విమర్శించనన్నారు. తన ఇంట్లో, బెడ్రూంలో కూడా ఆయన ఫొటో ఉంటుందని తెలిపారు.

# విద్యార్థుల సమస్యలు

# అడిగితే అరెస్టులు చేస్తారా

**పాలమకుల కస్తూర్బా బాలికల విద్యాలయాన్ని సందర్శించిన ఏఐఎస్ఎఫ్ విద్యార్థి నాయకులు అఖిల భారత విద్యార్థి సమైక్య**

**విద్యార్థుల ఆవేదన**

**మన సాక్షి గొంతుక /ఆగస్టు 31 / రాజేంద్రనగర్**



శంషాబాద్ :అన్నంలో పురుగులు వస్తున్నాయని చెబితే మిమ్మల్ని బెదిరిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు .పాలమాకుల కస్తూర్బా విద్యార్థులు నిన్న రాష్ట్రవ్యాప్తంగా సంచాలనం సృష్టించిన పాలమాకుల కస్తూర్బా పాఠశాల విద్యార్థులును ఈరోజు ఏఐఎస్ఎఫ్ విద్యార్థి నాయకులు సందర్శించారు ఇందులో భాగంగా కస్తూర్బా పాఠశాల విద్యార్థులు వారి ముందు తమ గోడు వేళ్ళబోసుకొని వెక్కివెక్కి మరి ఏడ్చారు. అంతేకాకుండా రోజు ఐదు లీటర్ల పాలు పక్కన పెట్టుకొని రోజంతా ఉపాధ్యాయులు చాయ్ తాగుతారని బాలికలు చెబుతున్నారు అంతేకాదు ఉపాధ్యాయులు సమయానికి రాకుండా 12 గంటలకు వచ్చి మళ్ళీ సమయం కాకముందుకు వెళ్లిపోతారని తెలిపారు తాము పాఠశాలలో ఎదుర్కొంటున్న ఇబ్బందులను తమ పట్ల ఉపాధ్యాయుడు వ్యవహరిస్తున్న తీరు గురించి విద్యార్థులు పూర్తిగా వివరించారు తమకు మంచినీళ్లు సరిగా ఇవ్వడం లేదని మంచి ఆహారం కూడా పెట్టడం లేదని తమకు సైన్స్ ల్యాబ్ లేదని షూస్ బట్టలు కూడా సరిగా ఇవ్వడం లేదని విన్నపించారు అంతేకాకుండా ఉపాధ్యాయులు వారు మంచి భోజనం చేసుకొని తింటున్నారు కానీ మేము అడిగితే మీ ఇంటి నుంచి తీసుకొచ్చి తినండి అని అంటున్నారు అలాగే ఉపాధ్యాయులు భరోసా ఇవ్వాల్సిన ఉపాధ్యాయులే 10వ తరగతి పరీక్షల్లో ఫెయిల్ చూస్తామని బెదిరిస్తున్నారు. ఇది ఎక్కడి రాజ్యమని తల్లిదండ్రులు ఆవేదన చేస్తున్నారు.చదువు చెప్పాల్సిన ఉపాధ్యాయులే చెప్పలేని పదజలంతో బూతులతో తిడుతున్నారు అని అన్నారు లిలిఏఐఎస్ఎఫ్ రంగారెడ్డి జిల్లా సహాయ కార్యదర్శి శివషాద్నగర్ డివిజన్ కార్యదర్శి ఆకాష్ నాయక్లిలి మాట్లాడుతూ విద్యార్థులపై ఇష్టాను రాజ్యాంగ వ్యవహరిస్తే ఊరుకోము అని హెచ్చరించారు. విద్యార్థుల పట్ల ఇష్టనురాజ్యాంగ ప్రవర్తించిన వారిపై వెంటనే ప్రభుత్వం వారిని సస్పెండ్ చేయాలని ఏఐఎస్ఎఫ్ విద్యార్థి నాయకులు డిమాండ్ చేశారు విద్యార్థుల పట్ల వారి సమస్యలను తెలుసుకుందామంటే విద్యార్థులకు రూములలో వేసి లాక్ చేస్తున్నారు. మీరు బయటకు వెళ్లి ఏమైనా చెప్తే మీకు %జ% ఇచ్చేస్తామని బెదిరిస్తున్నారు. ఇదెక్కడి చదవు ఇదెక్కడి న్యాయమని విద్యార్థి నాయకులు ప్రశ్నిస్తున్నారు .? విద్యార్థుల పట్ల కులభేద వివక్షతో మాట్లాడుతున్నారు విద్యార్థులను బెదిరిస్తూ ఉన్నారు. విద్యార్థులు ఏమైనా సమస్య బయటకు చెప్తే వారికి లాటికి నూనె రాసి మరి కొడుతున్నారు. పేద విద్యార్థులు చదువుకోవడమే తప్ప అని ప్రశ్నిస్తూ ఉన్నారు తల్లిదండ్రులుకాబట్టి వెంటనే ప్రభుత్వం విద్యార్థుల పట్ల ఇష్టను రాజ్యాంగ ప్రవర్తించిన వారిపై వారిని సస్పెండ్ చేయాలని డిమాండ్ చేస్తున్నారు విద్యార్థులు న్యాయం జరిగే వరకూ పోరాడుతామని హెచ్చరించారు లేనియెడలో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన చేస్తామని ఏఐఎస్ఎఫ్ డిమాండ్ చేస్తుందిఈ కార్యక్రమంలో సంతోష్ నాయక్, నరేష్, ఆమెర్, రమేష్ , తదితరులు విద్యార్థులు పాల్గొన్నారు

# సభ్యత్వ నమోదు కార్యక్రమం కార్యశాల

**మన సాక్షి గొంతుక ప్రతినిధి/నర్మెట్ట:**



బిజేపి నర్మెట్ట మండల అధ్యక్షులు రంగు మురళీ మరియు మండల కన్వీనర్ సోక్కం అనిల్ ఆధ్వర్యం లో భారతీయ జనతా పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జనగామ జిల్లా ప్రధాన కార్యదర్శి శివరాజ్ యాదవ్ మరియు జిల్లా కార్యదర్శి (జిల్లా సభ్యత్వ నమోదు ఇన్చార్జి) ధరవత్ రాజు నాయక్ హాజరయ్యారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రపంచలోనే అతి పెద్ద జాతీయ పార్టీ భారతీయ జనతా పార్టీ అని,అన్ని పార్టీలలో నాయకులు లీడర్ లు ఉంటారు కేవలం మన బీజేపీ లో మాత్రమే కార్యకర్తనే నాయకుడు లీడర్ అని అన్నారు. 2019 లో దాదాపు 11 లక్షల మంది మన తెలంగాణ లో సభ్యత్వ నమోదు చేశారు. ఈ సారి మనం అసెంబ్లీ ఎన్నికల్లో మెజారిటీ మరియు పార్లమెంట్ ఎన్నికల్లో 8 సీట్లు గెలుచుకొని మన తెలంగాణ లో మన కేడర్ పెరిగింది. మన బలం పెరిగింది అని జాతీయ పార్టీ నుండి మనం 50 లక్షల వరకు నూతన సభ్యత్వ నమోదు చేయాలని ఆదేశించారు. కావున ప్రతి ఒక్కరూ తమ తమ బూత్ లో 200 నూతన సభ్యత్వ నమోదులు చేయాలి అని అన్నారు. ఈ కార్యక్రమంలో కిసాన్ మోర్చ జిల్లా కార్యదర్శి బైరగోని ఆంజనేయులు,బీజేవైఎం జిల్లా అధికార ప్రతినిధి రాజబోయిన శ్రీనివాస్,మండల ఉపాధ్యక్షులు చెవుల రాజు,జహంగీర్,కార్యదర్శి సిద్దులు,కుర్ర నరేష్,మహిళా మోర్చా మండల అధ్యక్షులురాలు కొంపెల్లి అశ్విని,దళిత మోర్చా అధ్యక్షుడు బుచ్చల కొమురెల్లి, మోహన్ భాష,మండల నాయకులు వివిధ మోర్చా అధ్యక్షులు బూత్ అధ్యక్షులు కార్యకర్తలు యువకులు పాల్గొన్నారు.

# మచ్చ లేని ఉద్యోగ జీవితం ఆదర్శం

**జనగామ ఆర్టీసీ డిపో మేనేజర్ ఎస్.స్వాతి**

**మన సాక్షి గొంతుక ప్రతినిధి/జనగామ (ఆగస్టు,31):**




ఏ రంగంలో పనిచేసినా మచ్చలేని ఉద్యోగ జీవితం అభినందనీయం, ఆదర్శం అని జనగామ ఆర్టీసీ డిపో మేఓఓ అభినందనీయం,అంతేకాకుండా వారు ఇతరులకు ఆదర్శం అని అంటూ నేడు పదవి విరమణ చేసిన ఐదుగురు ఉద్యోగులు అలాంటి కోవకు చెందిన వారు కావడం,వారి సేవలను గుర్తించి వారిని సన్మానించే అవకాశం తనకు లభించడం అదృష్టంగా భావిస్తున్నానని అన్నారు. ప్రకృతి కూడా పరవశించి చిరు జల్లులతో ఆశీర్వదించి, శోభాయమానంగా జరిగిన ఈ కార్యక్రమంలో విశిష్ఠ అతిథిగా పాల్గొన్న సీనియర్ జర్నలిస్ట్, సామజిక సేవా సారథి లయన్ కన్న పరశురాములు మాట్లాడుతూ డిపో ప్రారంభము నుండి కార్మికులు, సిబ్బంది సమన్వయంతో పని చేసి డిపో అభివృద్ధికి కృషి చేశారని,పలు మార్లు అవార్డులు సాధించారని గుర్తు చేస్తూ అందులో నేడు పదవీ విరమణ చేస్తున్న వారూ ఉన్నారని అన్నారు. గత కొన్ని సంవత్సరాలుగా పాటిస్తున్న సాంప్రదాయం ప్రకారం పూర్వ ఉద్యోగి వి.ఎస్.ఆర్.రెడ్డి పంపిన కేకు లను పదవీ విరమణ చేసిన ఉద్యోగ దంపతులు కట్ చేసి పరస్పరం అభినందించుకున్నారు. డిపో ప్రాంగణంలో ఉన్న దేవాలయం అభివృద్ధి నిధికి యాదగిరి,నర్సోజీ లు పది వేల రూపాయల చొప్పున విరాళం ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్ డి.హుసేన్,ఎం ఎఫ్ అజయ్ కుమార్,ఏ.ఎం.ఎఫ్ లు రవీందర్,ఎస్.రమేశ్,టి.ఐ 3 ముస్త్యాల ముత్తయ్య,ఇంకా బి. శ్రీనివాస్,ప్రతాప్,ఉపచారి,ఆర్ . రాఘవరెడ్డి రమేశ్ గౌడ్,రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు. అకౌంటెంట్ ఎస్. రమేశ్,సీనియర్ అసిస్టెంట్ ఎస్.బి.ఎన్.రాజు కార్యక్రమ వ్యాఖ్యతలుగా వ్యవహరించి, సన్మాన గ్రహీతలను సభకు పరిచయం చేసి రంజింప చేసారు.

